18 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

ఆదివారం 13 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## ఇంటర్ ఫలితాల్లో..
# బాలికలే టాప్



**93 శాతంతో కృష్ణాజిల్లా మొదటి స్థానం**

**54 శాతంతో చిత్తూరు చివరి స్థానం**

**75 శాతంతో మెరుగైన కడప జిల్లా ఉత్తీర్ణత శాతం**

కడప ప్రతినిధి- మేజర్ న్యూస్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరఫలితా లను ప్రభుత్వం విడుదల చేసింది. శనివారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలను ప్రకటించారు. ఇందులో సెకండియర్ ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతం ఉత్తీర్ణత శాతంతో మిగతా 2పేజీలో

## తమ్ముళ్లకు
# తలంటు!

**నేతల విభేదాలపై సీఎం చంద్రబాబు సీరియస్**

**హద్దులు దాట వద్దని హెచ్చరిక**

**ఒకరి నియోజకవర్గాల్లో మరోకరు తలదూర్చవద్దని సూచన**

**మహానాడు వేదికను అధిష్టానం చూసుకుంటుంది**



కడప బ్యూరో - మేజర్న్యూస్

జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలకు ఆ పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు తలంటారు. హద్దులు దాటి ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. నేతలందరూ విభేదాలు వీడి కలసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఒకరి నియోజకవర్గం పరిధిలో మరొకరు తల దూ ర్చి వివాదాలు కొని తెచ్చుకోవద్దని చంద్రబాబు హెచ్చరించారు. నేతల మధ్య సఖ్యత లేకుంటే పులివెందుల నియోజకవర్గంలో పార్టీ బలోపేతం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఒంటి మిట్ట శ్రీ కోదండ రామస్వామి కల్యాణోత్సవంలో పాల్గొనేం దుకు సీఎం చంద్రబాబు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భం గా శుక్రవారం రాత్రి ఒంటిమిట్టలో బసచేసిన అధినేత బాబుతో జిల్లా నేతలు భేటీ అయ్యారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి (వాసు), జిల్లా ఇంచార్జీ మంత్రి సవిత, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజు రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, టీడీపీ నేతలు పులివెందుల ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), జమ్మలమడుగు ఇంచార్జీ సి భూపేష్ సుబ్బరామిరెడ్డి, కడప టీడీపీ నాయకుడు ఎస్ గోవర్ధన్ రెడ్డి, బద్వేల్ టీడీపీ నాయకుడు రితేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితి, నేతల పనితీరు, మే నెలలో జరిగే పార్టీ మహానాడు మిగతా 2పేజీలో

## గొంతెండుతున్న..
# పల్లెలు



**ముదురుతున్న ఎండలు..**

**ఎండుతున్న బోర్లు, స్కీంలు..**

**గ్రామాల్లో పొంచిఉన్న తాగునీటి ఎద్దడి**

**ఎద్దడి ఎదుర్కొనేందుకు రూ.10 కోట్లతో అధికారుల ముందస్తు ప్రణాళిక**

**236 గ్రామాలకు ట్రాంకర్ల ద్వారా నీటి సరఫరాకు యత్నం**

**మొదలైన బోర్ల ఫ్రెస్సింగ్, హైరింగ్, ఫ్లస్సింగ్**

**అవసరమైతే వ్యవసాయ బోర్లు స్వాధీనం**

కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. అప్పుడే గ్రామాలు దప్పిక పడుతున్నాయి. చాలా ప్రాంతాల్లో బోర్లు, చేతిపంపులు పని చేయడం లేదు. నీరు చుక్కరావడం లేదు. మంచినీటి కోసం పల్లె ప్రజలు వ్యవసాయబోర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నామని, రూ.10 కోట్లతో వేసవి ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఆదిశగా అడుగులు మాత్రం పడటం లేదు. బోర్లను ప్రెస్సింగ్, డీపెనింగ్ చేయాల్సి వుంది. సీపీడబ్ల్యు స్కీములకు మరమ్మత్తులు చేయాల్సి వుంది. ఇప్పటికే జిల్లాలోని 11 మండలాల్లోని 33 గ్రామాల్లో భూగర్భ జలాలు సైతం అడుగంటినట్లు ప్రభుత్వ నివేదికల ఆధారంగా తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని ట్రాన్స్‌పోర్టు చేయాల్సి ఉంది. జిల్లాలోని 236 గ్రామాల్లో ఈ పరిస్థితి ఎదురుకానున్నట్లు అధికారులు చెబుతున్నారు. మిగతా 2పేజీలో

## భక్తిశ్రద్ధలతో గంధోత్సవం



3లో

## మైదుకూరు రోడ్డు విస్తరణలో
# అవకతవకలు

**మున్సిపాలిటీ పరిధిలో తాము నిజాయితీగా చేశాం**

**ప్రొద్దుటూరులో దృతరాష్ట్ర పాలన**

**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: మైదుకూరు రోడ్డు విస్తరణలో అవకతవకలు జరిగాయనిని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన శనివారం మైదుకూరు రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి సర్పంచ్ శివచంద్రారెడ్డి అడుగుకు ఇంత చొప్పున కోట్ల రూపాయలు వసూలు చేశారని, ఇందులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి వాటా చెల్లించారని తమ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ సరిహద్దు వరకు విమర్శలకు తావు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేశామని తెలిపారు. ఏ ఒక్కరి నుంచి ఫిర్యాదులు అందలేదని అన్నారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి మిగతా 4పేజీలో

# ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్

(మొదటి పేజీ తరువాయి)

అగ్రస్థానంలో నిలిచింది. 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానానికి పరిమితమైంది. కడప జిల్లా 75 ఉత్తర శాతం సాధించి స్థానాన్ని మెరుగుపరచుకుంది పరీక్షల ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్స్ ఫలితాలలో గత 10 పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్ర వాప్తంగా ప్రస్తుతం మొదటి సంవత్సరం ఫలితాల్లో 70 శాతం విద్యార్థులు శాతం పాస్ కాగా, రెండో సంవత్సరంలో 83 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కడప జిల్లా మొదటి సంవత్సరం పరీక్షలు 15,301 మంది పరీక్షలు రాయగా 9295 మంది ఉత్తీర్ణత సాధించారు. 61శాతం పాసు నమోదయింది. ద్వితీయ సంవత్సరంగా 12,878 ప్రజలు హాజరు కాగా 9688 మంది ఉత్తీర్ణత సాధించారు. 75 శాతం ఉత్తీర్ణత సాధించారు మొత్తంగా గత పది సంవత్సరాలుగా ఇంటర్ పరీక్షలలో కడప జిల్లా ఉత్తీర్ణత శాతం మిగతా జిల్లాలతో పోల్చుకుంటే చాలా వెనుకబడి ఉండేది. 2025 సంవత్సరం గాను 75శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫస్టియర్ పాస్ పర్సంటేజీ..4,87,295 మంది ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు హాజరుకాగా, 3,42,979 మంది పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్లో 38,553 మంది పరీక్షలకు హాజరు కాగా, వీరిలో 23,991 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్ గా చూస్తే 70 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఒకేషనల్ లో అయితే 62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పాస్ పర్సంటేజీ 70 శాతం కాగా, ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 83 శాతం పాస్ అయ్యారు. సెకండియర్ లో 4,22,030 మంది విద్యార్థులు ఎగ్జామ్ హాజరుకాగా, 3,51,521 మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 33,289 మంది పరీక్ష రాయగా, 25,707 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విద్యార్థులలో 77 శాతం పాస్ అయ్యారు ఫస్టియర్లో అమ్మాయిలు 75 శాతం పాస్ కాగా, బాలురు



66 శాతం పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్ లో అయితే అమ్మాయిలు 71 శాతం పాస్ కాగా, బాలురు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ లో అమ్మాయిలు 86 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 80 శాతం పాసయ్యారు. ఒకేషనల్ లో అమ్మాయిలు 84 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 67 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**రీకౌంటింగ్‌కు అవకాశం..**

ప్రకటించిన ఫలితాల్లో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన తేదీలను ప్రకటించారు. ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు. అదే విధంగా ఫెయిలైన విద్యార్థుల కోసం థియరీ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు.

# టీడీపీ ఆఫీసు నమూనా ఖరారు

## అభినందించిన సీఎం చంద్రబాబు



**కడప - మేజర్ న్యూస్**

కడప నగరంలో నిర్మిస్తున్న కడప జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం నమూనా చిత్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. పార్టీ భవిష్యత్ తరాలకు సేవలందించే విధంగా భవన నిర్మాణ శైలిని రూపొందించినందుకు చంద్రబాబు నాయుడు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి (వాసు), జిల్లా టీడీపీ నేతలను అభినందించారు. అలాగే కడప నగరంలో మే 27, 28, 29వ తేదీల్లో జరగనున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి సంబంధించిన పనులపై కార్యా చరణ పై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించడం జరిగింది. ఈసారి జరిగే మహానాడు అత్య ద్భుతంగా జరగాలని దానికి కావాల్సిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, బద్వేల్ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శిగా దేవసాని ఆదిత్య రెడ్డి నియామకం



**కలసపాడు మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి కుమారుడు దేవసాని ఆదిత్య రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాకు ఇచ్చిన పనిని బాధ్యతగా తీసుకొని విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం పార్టీ అభివృద్ధి కి కూడా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల వైస్సార్ సిపి నాయకులు, మాజీ ఎంపీపీ బ్రాహ్మణపల్లి, సుధా, రామకృష్ణారెడ్డి, ఎంపీపీ, నారాయణ, వైయస్సార్ జిల్లా సెక్రెటరీ ఆక్టివ్ నెంబర్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ సగిలి. సుదర్శన్, పోరుమామిళ్ల వైఎస్ఆర్సిపి నాయకులు అసాన్ భాష, కలసపాడు మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొంతెండుతున్న పల్లెలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో పల్లెలు అప్పుడే తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో ఇది మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. జిల్లాలోని 35 మండలాల్లో 549 పంచాయతీలున్నాయి. ఇందులోని 1,922 హ్యాబిటేషన్ల పరిధిలో 2,219 చేతింపులు, 2,800 పీడబ్ల్యుఎస్, ఎంపీడబ్ల్యుఎస్, డీపీస్కీములు, 13 సీపీడబ్ల్యు స్కీములు ఉన్నాయి. ఇందులో చేతిపంపులు చాలా ప్రాంతాల్లో పని చేయడం లేదు. వీటిని గుర్తించి బోర్ల ఫ్లెస్సింగ్, హైరింగ్, ఫ్లస్సింగ్, డీపెనింగ్, ట్రాన్స్ఫర్టేషన్ చేయడానికి ఖర్చు చేయాల్సి ఉంది. కానీ మండల స్థాయి అధికారులు వీటి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తమకు ఫిర్యాదులున్న ప్రాంతాల్లో మాత్రం నామామాత్రం మరమ్మత్తులతో నెట్టుకొస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఏడుకోండలు ఇటీవల ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలతో కలిసి సంయుక్తంగా తాగునీటి ఎద్దడి నివారణపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఏఏ ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఎదురుకానుంది, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఆరా తీశారు. అన్ని ప్రాంతాల్లోని తాగునీటి చేతిపంపులు, బోర్లు, సీపీడబ్ల్యుస్కీముల పనితీరు పరిశీలించడమైంది. జిల్లాలో 13 స్కీములు పని చేస్తున్నాయి. 477 హ్యాబిటేషన్ల పరిధిలో 3,74,156 మందికి తాగునీటిని అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, వేసవి దృష్ట్యా జిల్లాలో తీవ్ర ప్రభావిత హ్యాబిటేషన్లు గుర్తించారు. జిల్లాలోని 236 గ్రామాల్లో ట్రాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి రావచ్చని అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన అవసరమైన నిధుల కోసం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రూ.10 కోట్లు అత్యవసర నిధులు కోరారు. ఈ నిధులను జూన్ వరకు ఖర్చు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కూడా జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి



ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ బోర్లను స్వాధీనం చేసుకుని గ్రామాల్లో నీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు సీపీడబ్ల్యుఎస్ స్కీములకు సంబంధించిన పనులను కూడా సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటిని కాంట్రాక్టర్లకు అప్పగించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలోని జమ్మలమడుగు, మైలవరం, కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, వల్లూరు, పెండ్లిమర్రి, పులివెందుల, లింగాల, తొండూరు, బద్వేల్, కాశీనాయన, కలసపాడు, అట్లూరు, మైదుకూరు నియోజక వర్గంలోని బిమఠం, దువ్వూరు, ఖాజీపేట వంటి పలు ప్రాంతాల్లో ప్రజలు నీటిఎద్దడి ప్రారంభమైంది. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పలు గ్రామాల్లో బోర్లు ఎండిపోయాయి. గంటసేపు చేతిపంపు కొడితే తప్ప గొంతు తడి ఆరడం లేదు. దీంతో ఈ ప్రాంతాల్లోని ప్రజలు వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు వెంటనే గ్రామాల్లోని బోర్లను గుర్తించి వాటిని ఫ్లెస్సింగ్, హైరింగ్, ఫ్లస్సింగ్, డీపెనింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

# తమ్ముళ్లకు తలంటు!

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. సందర్భంగా సీఎం బాబు జిల్లా నేతలను మందలించినట్లు సమాచారం. మహానాడు వేదిక ఖరారు అంశం అధిష్టానం పరిధిలో ఉంటుందని, పార్టీ పోలిట్ బ్యూరోలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీనిపై కూడా ఏకాభిప్రాయానికి రాలేక వివాదం సృష్టించుకోవడం మంచిది కాదన్నారు. ఎమ్మెల్యేలు ఎవరి నియోజకవర్గ పరిధిలో వారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అలాకాకుండా ఒకరి నియోజకవర్గంలో ఒకరు తల దూర్చి వివాదాలు తెచ్చుకోవద్దని అధినేత హెచ్చరించారు. ఎవరు ఎక్కడ లిమిట్ క్రాస్ చేస్తున్నారో తన వద్ద పూర్తి సమాచారం ఉందన్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు అందుతున్నాయని, పార్టీకి డ్యామేజ్ జరిగేలా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని బాబు స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు టీడీపీ వెంటే ఉన్నారని, అందుకే అద్భుతమైన ఫలితాలు ఇచ్చారని చెప్పారు. కానీ పులివెందులలో మన నేతల మధ్య సఖ్యత లేదన్నారు. ఎవరి పని వారు చేసుకుపోతే.. వివాదాలు ఎందుకు వస్తాయని సూటిగా పులివెందుల నేతలను ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జీలే నియోజకవర్గాల బాధ్యులని సీఎం బాబు స్పష్టం చేశారు. మహానాడు నిర్వహణ జిల్లా నేతలకు అంది వచ్చిన అవకాశం అని, విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా నేతలు గత ప్రభుత్వంలో టీడీపీ నేతలపై పెట్టిన అక్రమ కేసులతో పాటు మరికొన్ని కీలక సమస్యలను సీఎం దృష్టికి తెచ్చారు.

## నేడు గ్రామసభ నిర్వహించాలి : ఎంపీడీవో రమణారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పోరుమామిళ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. ఈ విషయమై ఆదివారంలో డప్పు ద్వారా విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. గ్రామసభలు నిర్వహించి ఫోటోలు, వీడియోలను ఈ-గ్రామ స్వరాజ్ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు.

## భావన కాలేజీ విద్యార్థుల విజయభేరి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో భావన కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల కరస్పాండెంట్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్య శర్మ, డైరెక్టర్ షమీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ లో లక్ష్మిదీపిక 464, టి.కె. భార్గవి 462, సీనియర్ ఎంపిసి విభాగంలో వీర గణేష్ 989, కమాల్ బాష 986 మార్కులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారు అధ్యాపక సిబ్బందితో కలిసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు

ఏపీ మోడల్ స్కూల్ ప్రభంజనం



**వల్లూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో గంగాయ్య పల్లె ఏపీ మోడల్ స్కూల్ బాలికలు సత్తా చాటారు శనివారం వెలువడిన ఫలితాల్లో ప్రథమ ద్వితీయ బైపిసిలో ఎన్.దివ్యసాయి 940 ఎంపీసీలో కె.స్పందన 935 సీఈసీలో డి.శ్యామల 853 మార్కులు సాధించి బాలికలు ప్రభంజనం సృష్టించారువి ఇంటర్ ప్రథమ ఎంపీసీ ఆర్ స్పందన 4 22 బైపిసిలో జి.లక్ష్మీదేవి 406 సీఈసీలో ఎం. ముబిన్443 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లోసత్తా చాటిన బాలికలను అభినందించారు.

## ముద్దం వారి పల్లెలో ముగిసిన అంకాలమ్మ తల్లి పోతురాజు, ఆంజనేయ స్వామి శిలా విగ్రహ ప్రతిష్ట



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి. తులసమ్మ దంపతులు. కలసపాడు మండలంలోని ముద్దం వారి పల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా అంకాలమ్మ పోతురాజు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను సర్పంచ్ అంకన గోవిందమ్మ కుమారులు, జడ్పిటిసి, అంకన గురువిరెడ్డి, వారి తమ్ముడు మైన్స్ పారిశ్రామికవేత్త అంకన మల్లారెడ్డి, అంకన భాస్కర్ రెడ్డి, పోలీస్ అంకిరెడ్డి, జీవన్ రెడ్డి, చంద్రారెడ్డి, బొజ్జ వెంకటేశ్వర్లు అందరూ కలిసి అమ్మవారి కలశాన్ని గుడి చుట్టూ ప్రదక్షణ చేసి ప్రతిష్టించారు, పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తాదుల అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం రాష్ట్ర హంస ప్రభుత్వ అవార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య ఏర్పాటుచేసిన భజన, కోలాటాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

# చలివేంద్రం ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టిబి రోడ్డు నందు మౌనిక రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఛైర్మెన్ జేష్ఠాది రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రముఖులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి మరియు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి యు.సల్మాన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకి మంచినీటి మజ్జిగని అందజేశారు. భారీగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం జేష్ఠాది రవికుమార్ మాట్లాడుతూ గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలను ఎన్నో చేసాం చేస్తున్నాం ముఖ్యంగా పేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్థికంగా పుస్తకాల సంబంధించి తాము సహాయం చేస్తామని, అలాంటి వారు ఉంటే మమ్మల్ని కలవచ్చు అని అన్నారు తదుపరి ప్రజలు రవికుమార్ మిత్రబృందం అందరికీ మజ్జిగను అందజేశారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్‌కు 455 మార్కులు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్ ప్రథమ సంవత్సరం (2025) శనివారం వెలువడిన ఫలితాలలో మైదుకూరు పట్టణం సాయినాథ పురానికి చెందిన బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్ (నాని) 455/470 మార్కులు సాధించాడు. గ్రూప్ లో వందకి 99% మార్కులు కైవసం చేసుకున్నాడు. బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, భౌతికశాస్త్ర అధ్యాపకుడు, మోటివేషనల్ స్పీకర్ బొమ్మిశెట్టి మోహన్ కుమారుడు. వచ్చే ఏడాది మంచి మార్కులు సాధించి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటి సీట్ సాధించడమే తన ముందున్న లక్ష్యమని త్రిలోక్ అంటున్నారు.

# బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించండి

ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం ముస్లిం కోట వీధిలో స్వాతంత్రం మునుపు నుంచి ఉర్దూ పాఠశాల నడుస్తున్నదని ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఈ పాఠశాలను మార్చాలని చూస్తుందని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కొని ఎంపీపీఎస్ ఉర్దూ మెయిన్ స్కూల్ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్ వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 117 జీవో ద్వారా 3, 4, 5 తరగతులను జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్ నందు చేర్చడం జరిగినదని, మిగిలిన 1, 2 తరగతిలో విద్యార్థులు ఇక్కడే ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం కొత్త జీవో ద్వారా ఫౌండేషన్ ప్లస్ గా ఉన్న ఈ పాఠశాలను ఫౌండేషన్ స్కూల్ గా మార్చుటకు ప్రతిపాదనలు పంపి ఉన్నారని, అలా కాకుండా ఈ స్కూల్ ను బేసిక్ ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు శామీర్,ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విస్తృతంగా పోలీసుల అవగాహన



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదని తల్లి దండ్రులకు సూచించారు. వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్‌లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసరమన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

## వైయస్సార్‌సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా దేవసాని ఆదిత్య రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి తనయుడు దేవ సాని ఆదిత్య రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమా మిళ్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదిత్య రెడ్డిని జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ రాళ్లపల్లి నర్సింహులు, రాజా సాహెబ్ పేట సర్పంచ్ గాజులపల్లె జనార్దన్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, రామచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, గంగయ్య, నారాయ ణరెడ్డి, మస్తాన్ తదితరులు పూలమాలలు మరియు శాలువాతో సత్కరించడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

అలరించిన ఫకీర్ల విన్యాసాలు
పీఠాధిపతి ఇంటి నుంచి సాగిన ఉత్సవం
స్వామి వార్లకు పూల చాదర్ సమర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**కమలాపురం, మేజర్‌న్యూస్:** దర్గా -ఏ-గఫారియా ఉరుసు-ఏ-షరీఫ్ ఉత్సవాలు కమలాపురం లో అంగరంగ వైభవంగా సాగుతున్నాయి ఈఉత్సవాల్లో భాగంగా గంధోత్సవం శనివారం రాత్రి జరిగింది దర్గా పీఠాధిపతి (మూతవల్లి) సజ్జాద్-ఏ-నషీన్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య గందోత్సవం సాగింది పీఠాధిపతి దర్గాలోని స్వామివార్ల మజార్లపై పూల చాదర్ సమర్పించి గంధం ఎక్కించారు అనంతరం భక్తులందరికీ పంచి పెట్టారు పీఠాధిపతి నివాసం నుంచి గంధం సామాగ్రిని వేద తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు అక్కడినుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందిని లో గంధం ఊరేగించారు ఈ కార్యక్రమంలో తమిళనాడు నుంచి తీసుకొచ్చిన బాణాసంచా కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చిన దప్పు వాయిద్యాలు పకీర్ల విన్యాసాలు అబ్బుర పరిచాయి పోటాపోటీగా ఖవ్వాలి కార్యక్రమం జరిగింది ఈ పోటీల్లో ఢిల్లీకి చెందిన ఖుత్ బీ బ్రదర్స్ యూపీ కి చెందిన సర్వరాజు అన్వర్ సాబరి లా మధ్య రాత్రి అంతా ఈ పోటీలు పోటాపోటీగా సాగాయి దర్గా కమిటీ కన్వీనర్ ఇస్మాయిల్ ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దర్గా ఉరుసు ఉత్సవాల్లోని గందోత్సవంలో పాలుపంచుకున్నారు స్వామి వార్ల మజార్లపై పూల చాదర్ ఫాతేహాల్ ను సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు దర్గా పీఠాధిపతులు శ్రీ ఫైజల్ గఫర్ షా ఖాద్రిద్వారా సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి ఉరుసుశుభాకాంక్షలు తెలిపారు

### ఇంటర్ ఫలితాలలో అద్భుత విజయాలను సాధించిన

## శ్రీ చైతన్య జూనియర్ అకాడమి



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో శనివారం విడుల చేసిన ఇంటర్ ఫలితాలలో కడప నగరంలో శంకరాపురంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ అకాడమి కాలేజీ 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ సి. రమేష్, కరస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువున్న రిహాన్ 465 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారని, అదేవిధంగా బైపిసి చదువుతున్న నియాజ్ 434 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని పేర్కొన్నారు. తమ కాలేజీలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వీరందని ప్రిన్సిపాల్, కరస్పాండ్‌లు అభినందించారు. ఇంతటి ఉత్తిరణకు కారణమైన కాలేజి సిబ్బందిని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజి సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## ప్రథమ సంవత్సరం ఇంటర్లో ప్రతిభ చాటిన శాంతి పరిమళ



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణానికి చెందిన శాంతి పరిమళ ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 440కి 435 మార్కులు సాధించి ప్రతిభ కనపరిచింది. శాంతి పరిమళ తల్లిదండ్రులైన విక్టర్,వరలక్ష్మి ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. ప్రతిభ చాటిన శాంతి పరిమళకు ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో దీప్తి కాలేజీ విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో దీప్తి కళాశాల విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ బాల సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ లో శాన్వీరెడ్డి 465, నాగ వనజ, రేణు శ్రీ రెడ్డి, వర్షిణి, హప్సా అంజుం, సల్మా 464, జూనియర్ బైపీసీ విభాగంలో పావని, సబియా 433, బుషారా రాయన్ 432, సీనియర్ ఎంపిసి విభాగంలో వెంకట జశ్వంత్ 984, మహిధర్ రెడ్డి 983, వెంకట లక్ష్మి 982, సీనియర్ బైపీసీ విభాగంలో ఆహిల్ రషీద్ 964, సంతోష్ కుమార్ 957, సుకీర్తి రెడ్డి, నవాజ్ 952 సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారు అధ్యాపక సిబ్బందితో కలిసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## శ్రీ విద్యా కాలేజీ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించారని కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ లో గణేష్, ముని చందన 466, రంగ హర్షవర్ధన్, సుమయా సుల్తానా 465, జూనియర్ బైపీసీ విభాగంలో పవన్ కుమార్ 431, మైథిలి రెడ్డి 430, జాహ్నవి రెడ్డి 436, సీనియర్ ఎంపిసి విభాగంలో గీతాంజలి 991, తేజశ్విని 990, నస్రీన్ 988, ముష్కాన్, లిఖిత, నవల్ 987, సాహితీ, సనా, నాగ గాయత్రి 985, సీనియర్ బైపీసీ విభాగంలో సబ్రిన్, రహమతున్నీసా, మూయిజ్ 981, సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారు అధ్యాపక సిబ్బందితో కలిసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# ఇమామ్. మౌజన్ లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇమామ్. మౌజన్ లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వి ఎస్ ముక్తియార్ కోరారు. పట్టణంలో ఎస్. కె గ్రాండ్ హోటల్ నందు శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ కి మాజీ మున్సిపల్ చైర్మన్ వి ఎస్ ముక్తియార్ మరియు మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ మరియు సభ్యులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ముక్తి యార్ మాట్లాడుతూ పేద ఇమామ్ మౌజన్ లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు అలాగే ప్రొద్దుటూరు మైనార్టీస్ లకు ఎక్కువ రుణాలు ఇవ్వడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఏపీ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ఇమామ్ మౌజన్ లకు సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడి సబ్సిడీ రుణాలు వారి కోట వారికి అందించడానికి ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొల్లారం భాష. ఇలియాస్ ఖురేషి. ఉల్మాయే హింద్ పట్టణ అధ్యక్షులు ఖజా. టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు ఖలీల్. మైనార్టీ పట్టణ కార్యదర్శి సాదిక్. డాక్టర్ గౌస్ మోదిన్. లాయర్ షకిల్ అహ్మద్. మెహమూద్. యూసుఫ్.ఫరన్. హనీఫ్. సోహెల్. పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎంఈసి, సిఈసి విభాగాలలో మాస్టర్స్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శనివారం విడుదల అయిన ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో మాస్టర్స్ కాలేజీ నందు ఎంఈసి, సిఈసి విభాగాలలో లిఖిత్ ఫణి తేజ 489, ముబీస్ ఫర్హాత్ 479, లిఖిత 476, మునిచరణ్ 473, నందిని 468, దివ్య శ్రీ 468, అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో సాయి శ్రీ రక్షిత 980, నాగ ధను శ్రీ 980, అబ్దుల్ హమీద్ 848, చైతన్య 947, సానియా తబ్సుమ్ 947 మార్కులు సాధించారని వివరించారు ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీవిద్యార్థులను కాలేజీ ప్రిన్సిపల్ ముని భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు సంజీవ రాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ముని శ్రీనివాసరెడ్డి, శర్మ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో చైత్ర పూర్ణిమ సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత చండీ మహా హెూమాలు దేవాలయంలో ఆలయ ఈవో కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు గారు వారి శిష్య బృందంతో ఘనంగా నిర్వహించారు.

## మైదుకూరు రోడ్డు విస్తరణలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు వంకరటింకరగా కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిని స్వాగతిస్తున్నామని, రోడ్డు విస్తరణలో అందరికి సమన్యాయం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఇక్కడ మాత్రం అడుగడుగునా సర్పంచ్ శివచంద్రారెడ్డి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ప్రొద్దుటూరులో ప్రస్తుతం ధృతరాష్ట్రుని పాలన కొనసాగుతోందన్నారు. వయో భారంతో ఎమ్మెల్యే పరిపాలన సాగిస్తూ తన వారసుడైన కొండారెడ్డికి సర్వాధికారాలు కట్టబెట్టి డమ్మీగా మారిపోయారన్నారు. ధనార్జనే ధ్యేయంగా కొండారెడ్డి పరిపాలన చేస్తున్నాడని విమర్శించారు. చివరికి ధృతరాష్ట్రుడు వానప్రస్థానం వెళ్లినట్లే ఓటమి చెందాక ఎమ్మెల్యే కామనూరుకు పరిమితమవుతాడని, కొండారెడ్డి హైదరాబాద్లో నివాసం ఏర్పాటు చేసుకుంటారన్నారు. మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి శివచంద్రారెడ్డి కొండారెడ్డితో చీకటి ఒప్పందం చేసుకున్నాడని తెలిపారు. వ్యాపారస్తులు తమ స్థలాలు పోకుండా ఉండేందుకు అడుగుకు ఇంత చొప్పున సర్పంచు డబ్బు చెల్లించారన్నారు. రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి ఎవరు అడ్డం వచ్చినా ఆపబోమని ఉక్కు పాదం మోపుతానని ఎమ్మెల్యే వరద మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చెప్పిన దానికి వాస్తవంగా జరుగుతున్న దానికి ఏమాత్రం సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే వరద తన కుమారుడు కొండారెడిడ్డికి రూ.1000 కోట్లు సంపాదించి పెట్టాలన్న లక్ష్యంతో ఏమి పట్టించుకోకుండా ఉన్నారన్నారు. గత ఎన్నికల సమయంలో మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్ లాంటివాటిపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు క్రికెట్ బుకీలను, మట్కా నిర్వాహకులను తన పార్టీలో చేర్చుకున్నారన్నారు. దీనిపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగేంద్రారెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ద్వార్శల గురునాథరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో వేంపల్లి నారాయణ కాలేజీ మండలం ఫస్ట్

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వేంపల్లి లో ని నారాయణ జూనియర్ కాలేజీ లో స్థాపించిన మొదటి సంవత్సరమే మండలం ఫస్ట్ సాధించింది. అతి తక్కువ సమయంలో నారాయణ జూనియర్ కాలేజీ తన సత్తా చాటడంతో కాలేజీ యాజమాన్యం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కరస్పాండెంట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఊహించిన విధంగా అద్భుతమైన ఫలితాలు సాధించి వేంపల్లి మండలంలో అతి తక్కువ సమయంలో పెద్ద విజయం సాధించడం జరిగింది అని ఇందుకు కృషి చేసిన సిబ్బంది కి విజయం సాధించిన విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్‌లో ఎస్.కె. విద్యాసంస్థల విద్యార్థుల విజయకేతనం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎస్. కె. విద్యాసంస్థల (పి. ఎస్.ఆర్ జూనియర్ కాలేజ్) విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో వి. లక్ష్మి 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించగా ఎల్.పద్మాంజలి 462 టి. యల్.వైష్ణవి 460 మార్కులు సాధించారు. అలాగే 400 మార్కులు పైన 16 మంది విద్యార్థులు మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.పీ.సీ విభాగంలో జి.వైష్ణవి 1000 మార్కులకు గాను 985 మార్కులు బి.అక్షిత 968 మార్కులు బై.బీ.సీ విభాగంలో కే. నాగలక్ష్మి 953 మార్కులు అలాగే 900 మార్కులు పైన పది మంది విద్యార్థులు సాధించారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఎస్. కె విద్యాసంస్థల చైర్మన్ అఫ్రోజ్ బాషా షేక్, సీ.ఈ.ఓ షేక్ హెచ్.ఎం ఖాద్రి,ఏ.వో పి.వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసులు, అధ్యాపక, సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు.

## గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పెన్నానది తీరాన వెలసిన రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం 7 గంటలకు కలశ పూజ, హెూమము, అనంతరం ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు దేవస్థానం నందు గంగా రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి 9 గంటలకు స్వామి వారిని హంస వాహనంపై వేంచేసింపచేసి రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు,మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.



## ఇంటర్ ఫలితాలలో' అక్షర దే అగ్రస్థానం

వేంపల్లె, మేజర్ న్యూస్: నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేంపల్లి అక్షర బాలికల జూనియర్ కళాశాల అమ్మాయిలు మండల స్థాయిలో మొదటి స్థానం సంపాదించారని కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి తెలిపారు. మొదటి సంవత్సరం యం.పి.సి విభాగం లో 445 మార్కులతో వైష్ణవి సుకన్య మండలం ఫస్ట్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం యంపిసి విభాగంలో 963 మార్కులతో యస్.పాతిమా, బైపిసి విభాగం లో 956 మార్కులతో వి.వైష్ణవి మండలస్థాయిలో మొదటి స్థానం సాధించారు. మొదటి సంవత్సరంలో యస్.ముబీనా 433 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంతో పాటు 400పైగా 8 మంది అమ్మాయిలు సాధించారు. రెండవ సంవత్సరం లో కె.ముత్యాలమ్మ యస్.అఫ్సీన్ లు 962 మార్కులతో మండల ద్వితీయ స్థానంతో పాటు 8మంది అమ్మాయిలు 900పైగా మార్కు లు సాధించారని పేర్కొన్నారు. స్వీట్లు పంచి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల వద్ద బాన సంచా పెల్చి సంభరాలు చేసుకున్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన బాయ్స్ కాలేజ్ విద్యార్థులు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: మార్చి 2025లో జరిగిన ఇంటర్ పరీక్షా ఫలితాల లో జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీ (బాలురు) విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సర ఎంపీసీలో బి.పూర్ణనంద్ 470 మార్కులకుగాను 457మార్కులు, బైపీసీలో ఆంజనేయులు 440మార్కులకు గాను 387 మార్కులు, సీఈసీ లో చిన్న ఓబులేసు 500మార్కులకుగాను 424, రెండవ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో పి.రాజేష్ 1000 లకు గాను 897మార్కులు, సీఈసీలో డి.అనిల్ కుమార్ 1000లకు గాను 897మార్కులు రెండవ సంవత్సరం లో 66 పాస్ అయ్యారు అని ప్రిన్సిపాల్ జి. జయ సుబ్బారెడ్డి తెలియ జేశారు. సాధారణ విద్యార్థులతో ఉత్తమ్ ఫలితాలు సాధింపజేస్తున్నామని ఇంటర్ తో పాటు నీట్,ఎంసెట్ కు కూడా ప్రిపేర్ చేపిస్తున్నామని 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఇంటర్ కోసం ప్రభుత్వ జూనియర్ కాలేజీ (బాలురు) జమ్మలమడుగు నందు చేరాలని తెలియజేసారు.

## పెండ్లిమర్రి ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలు

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్ ప్రథమ,, ద్వితీయ పరీక్ష ఫలితాలలో పెండ్లిమర్రి మండలం పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో 38.5% సాధించారు.. సైన్స్ అండ్ ఆర్ట్స్ గ్రూపు లలో 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా,, 42 మంది విద్యార్థులు విజయం సాధిం చటం గమనార్హం. ఇక ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సైన్స్ అండ్ ఆర్ట్స్ గ్రూపులకు కలిపి 65 మంది హాజరు కాగా అందులో 38 మంది విద్యార్థులు విజయం సాధించారు.ఉత్తీర్ణత 58% సాధించటం విశేషం... ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ కి సంబంధించి, ఎం. చిన్ని 388 మార్కులు,, వి మల్లీశ్వరి 364 మార్కులు, బి. మనీషా 329 బి. అలేఖ్య 316 మార్కులు సాధించారు... అలాగే బై.పి.సి. కి చెందిన యు. సోనీ 365,, జి చంద్ర జ్యోతి 344, వై. రెడ్డెమ్మ 329 మార్కులు సాధించారు ..ఇక ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ. కి చెందిన గీతా వాణి 886 మార్కులు,, లావణ్య 814, బై.పీ.సీ. కి చెందిన వెంకట మోహన్ 908,, వెంకటేష్ 851, సిఇసి టాపర్‌గా టి. దివ్య 818, సుమిత్ర 680, ఎం. గంగాదేవి 649 మార్కులు సాధించారు.ప్రభుత్వ కళాశాల సాధించిన ఈ విజయం పట్ల ప్రిన్సిపల్ ఇందిర సంతోషం వెలిబుచ్చారు.



## శ్రీ వీరబ్రహ్మేంద్ర కళాశాల విజయభేరి

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా వెలుబడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులలో గోవిందాయపల్లె వరలక్ష్మి బైపిసి గ్రూప్ లో 841 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది ద్వితీయ స్థానంలో రహీమ్ బీ 688 మార్కులు సాధించగా ఎంపీసీ లో 674 జి.రాజేశ్వరి మార్కులు సాధించారని వారు తెలిపారు గ్రామీణ ప్రాంతంలో విద్యను అభ్యసిస్తూ కార్పొరేట్ కళాశాలలకు గీటుగా మా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం మాకు అందరికీ గర్వకారణమని వారు తెలియజేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రి వర్యులు డిఎల్ రవీంద్రా రెడ్డి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ యస్.కె వలి వారు అభినందించారు. 2025-26 విద్యా సంవత్సరమునకు అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని కళాశాల ప్రిన్సిపల్ తెలియచేశారు ఈ కార్యక్రమం లో అధ్యాపకులు జగన్, బాల సుబ్బయ్య,శారద,స్వప్న,తులసి,కుమారి,సందీప్ పాల్గొన్నారు.

## సత్తా చాటిన సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :జమ్మలమడుగు పట్టణంలో ఉన్న సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది.కళాశాల విద్యార్థులు ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ అన్ని గ్రూపులలోనూ అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులతో పాటు టౌన్ స్థాయిలోనూ సత్తాచాటారు. మట్టిలో మాణిక్యాల్లాంటి తమ విద్యార్థుల ప్రతిభతో కళాశాల జమ్మలమడుగులో రాష్ట్రంలో 5,7,9 వస్థానంలో నిలిపింది. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో హెచ్. హాసిని భాయ్ 464మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించి కళాశాల కీర్తిని చాటింది. అదే గ్రూపులో జి. సహస్ర 462 మార్కులతో 7వ ర్యాంకు సి.మమత 460 మార్కులతో 9వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. సిఇసి విభాగంలో లహరి 465 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. సెకండ్ ఇయర్ ఫలితాల్లో నూ విద్యార్థులు తమ సత్తాను నిరూపించారు. ఎంపీసీలో కె.సర్వజ్ఞ 987 మార్కుల తో టౌన్ ఫస్ట్ స్థానంలో నిలిచింది. బైపిసిలో ఐ జె భావన 972 మార్కులు, ఏ. గురు లలిత 971 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. జి. లావణ్య 933 మార్కులతో ఉత్తమ ఫలితం సాధించారు. కళాశాల కరస్పాండెంట్ పాలనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావం కృషి అధ్యాపకుల నిరంతర ప్రోత్సాహం వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్య మయ్యాయని అన్నారు. సాయి పరమేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థుల ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు.




## నలంద జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

పులివెందుల మేజర్ న్యూస్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో పులి వెందుల టౌన్ సెకండ్ ర్యాంకు సాధించిన జి హసిఫా (464/470)బి సాయికుమార్ రెడ్డి (464/470) వైవి గౌతమి(460/470). నజ్మా 418/440, గంగ 415/440, సాయి ప్రవళిక 413/440, హస్సిరా 405/440, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బి దివ్య 972/1000, బి సాయి గౌతమి 956, పవన్ కుమార్ 955, హాసిని 961, తేజస్వి 940 అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ వెంకటస్వామిరెడ్డి, ఉపాధ్యాయబృందం అభినందించారు



## శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ విజయకేతనం

పులివెందుల మేజర్ న్యూస్ నేడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ విజయకేతనం సాధించినట్లు శ్రీ సాయి చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్, సహ వ్యవస్థాపకురాలు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ నందు 462/470 మార్కులతో బి అభిషేక్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు, బైపీసీ నందు ఎం సాహితీ 429/440, సిఇసి నందు 448/500 మార్కులతో ఏదక్ష అక్షయ రెడ్డి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నుండి 963/1000 మార్కులతో వి హర్షిత, బైపిసి నుండి 981/1000 మార్కులతో ఎస్ హరీష్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు, సిఇసి నందు ఎస్. ఫయాజ్ 864/1000 మార్కులు సాధించారు. మరియు ఇంటర్ ఫస్టియర్ నుండి 400 మార్కులు పైగా 30 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్ నుంచి 900 మార్కులు పైగా 18 మంది విద్యార్థులు కాలేజ్ మొత్తం 90.5% ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా శ్రీ సాయి చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ %డ% సహ వ్యవస్థాపకురాలు నీరాజారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులకు అసాధారణమైన కోచింగ్‌ని నిరంతరం అందిస్తూ అద్భుతమైన కోచింగ్ అందించడం చక్కగా నిర్మాణాత్మకమైన మైక్రో షెడ్యూల్, రెగ్యులర్, ఇంటర్నల్ పరీక్షలు సమగ్ర ర్యాంకింగ్ వ్యవస్థ అంకితభావంతో కూడిన అధ్యాపకుల బృందాన్ని అందించడంలో మేము గర్వపడుతున్నాము అని అన్నారు. ఈ విజయానికి స్థాపకుడు చైర్మన్ ఏ, నారాయణరెడ్డి, డైరెక్టర్ పివెంకట సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎద్దుల గంగిరెడ్డి అధ్యాప కులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రశంసలను తెలియజేశారు.

## ప్రతిభ చాటిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో కడప జిల్లా పోరుమామిళ్లలో శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థులు ప్రతిభను చూపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో మనోజ్ కుమార్ రెడ్డి 987/1000, ఆయేషా పర్వీన్ 987/1000 వీరిద్దరూ టౌన్ ఫస్ట్, జూనియర్ ఎంపీసీ గ్రూప్ లో విష్ణువర్ధన్ 465/470, సబిహా అంజుమ్ 465/470, వీరిద్దరూ టౌన్ ఫస్ట్, అలాగే టౌన్ సెకండ్ ప్లేస్ లో ఐదు మంది విద్యార్థులు, జూనియర్ బైపిసి గ్రూప్‌లో వీరబృంద 432/440, ఖాజాఖిజర్432/440, షర్మిల 432/440, చందన 432/440, అలాగే టౌన్ సెకండ్ ప్లేస్‌లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ పాండు రంగారెడ్డి తెలిపారు. 108 మంది విద్యార్థులు400పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.

## లింగాల మండల ఇంటర్మీడియట్ విద్యార్థుల అద్భుత విజయాలు

### గురుకులం ప్రిన్సిపాల్ సత్యవతమ్మ



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలం లోని ఇంటర్మీడియట్ విద్యార్థులు మంచి ఫలితాలు రావడంతో అటు విద్యార్థి తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఇప్పట్ల సమీపంలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ఈ విషయాన్ని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతమ్మ తెలియజేశారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విద్యార్థిని సి భావన,925 మార్కులు, ఎంపీసీ విద్యార్థిని పి. చైతన్య 887 మార్కులతో ఉత్తీర్ణులై గురుకుల స్థాయిని మరింతగా పేరు పెంచారు .మొత్తం 57 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులవడం విశేషం. ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన 66 మందిలో 62 మంది ఉత్తీర్ణత సాధించడం మరో గర్వకారణం అని ప్రిన్సిపాల్ సత్యవతమ్మ అన్నారు. ఇటు లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఫలితాల్లో తమ ప్రతిభను చాటారు. ఈ కాలేజీ నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన 67మందిలో 55 మంది ఉత్తీర్ణులై మంచి విజయం సాధించగా, రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన 50 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణులవడం విశేషం అని ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ఎలాంటి ఉన్నత ప్రమాణాలను చేరగలవో నిరూపిస్తున్నాయి.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ విజయవాడ మంగళగిరిలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రణీత్ కుమార్ బావ మరిది సతీష్ శిరీష వివాహవేడుకలు మంగళ గిరిలోని హ్యాపీ రిసార్ట్స్ నందు అంగరంగ వైభవంగా జరిగింది ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా వైఎస్ మనోహర్ రెడ్డి పాల్గొని వధూ వరులకు నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వధూ వరుల బంధుమిత్రులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శాశ్వత అన్నదానానికి దాత నామా నిత్యానంద ఐదు లక్షలు విరాళం

వేంపల్లె, మేజర్ న్యూస్: శ్రీశ్రీ గౌరిదేవి బలిజ సంఘం శాస్వత అన్నదానానికి నామా నారమ్మ, నామా చిన్నయ్య దంపతుల కుమారుడు నామా నిత్యానంద్(ఎన్ఆర్ఐ) విరాళం అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. శనివారం గౌరిదేవి ఆలయంలో దాత రూ. 5,16,116 ల నగదును అందజేశారు. అనంతరం కుళాయప్ప, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆ నగదు రాబడిని ప్రతి ఏడాది కార్తీక మాసం శ్రీగౌరీ దేవి పండుగ పూరైన తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తా మన్నారు. దాత నామా నిత్యానంద ని శాలువ కప్పి పూలమాలతో ఘనం గా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రసాద్ శర్మ, సంఘ నాయకులు కొత్తూరు రెడ్డయ్య, యడాల రామచంద్ర, గాలి హరిప్రసాద్, ముత్యాల ఆంజనేయులు, కుంభగిరి నాగేంద్ర



బాబు, నామా లక్ష్మీ నారాయణ, జ్ఞానేశ్వర్, ఆరుశేర్ల ప్రసాద్, నామా రవి, యడాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్



పులివెందుల మేజర్ న్యూస్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ పై సిలిండర్ కు 50 రూపాయలు పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లా డుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వంట గ్యాస్ ధర పెంచడం పరిపాటి అయిందని, సిలిండర్ పై ప్రతి సారి మోఢీ ప్రభుత్వం రూ 50 పెంచి ప్రజలపై అదనపు భారం వేయడం జరిగిందన్నారు. అచ్చే దిన్ అంటే ధరలు పెంచడమా, సబ్ కా వికాస్ అంటే ఇదేనా మోఢీ అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో 2014 మేలో వంట గ్యాస్ సిలిండర్ ధర రూ 410 వుండేదని చెప్పారు. బిజెపి పాలనలో గ్యాస్ ధర రూ 853 అయ్యిందని చెప్పారు. గృహిణులు వంట గదిలోకి పోవాలన్నా,గ్యాస్ స్టవ్ వెలిగించాలన్నా భయపడి పోతున్నట్లు చెప్పారు. పదేపదే మహిళల కంట కన్నీరు ఒలికించడం ప్రధానికి మంచిది కాదన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వానికి వేలూరు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు.

## పోరుబాట సదస్సును జయప్రదం చేయండి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ పిలుపు

చెన్నూరు మేజర్ న్యూస్: గత ప్రభుత్వం పెండింగ్ ఆర్థిక బకాయిలను ఏపీజీఎల్ఐ జడ్పీ పిఎఫ్ బకాయిలన్నీ పూర్తిగా ఈ ప్రభుత్వం చెల్లించిందని మిగిలి ఉన్న ఆర్థిక బకాయిలు 11వ పిఆర్సి బకాయిలు డిఏల బకాయిలు 2022 నుండి ఇ ఎల్ ఎన్కాష్మెంట్ తదితర బకాయిలు చెల్లించి 12వ పిఆర్సి కమిటీ నియమించాలని ఐ ఆర్ 29% ప్రకటించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 13న కర్నూలు యూ టి ఎఫ్ భువన్ వద్ద నిర్వహిస్తున్న పోరుబాట సదస్సు జయప్రదం చేయాలనీ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా చెన్నూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి వీరనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే గత ప్రభుత్వం ప్రాథమిక విద్య నిర్వీర్యముకు తీసుకువచ్చిన జీవో 117 ను రద్దుచేసి ఈ ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థ తీసుకురావాలనుకోవడం పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని సగం పంచాయతీలో కూడా మాడల్ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేయక పోవడం తగదన్నారు. అలాగే మోడల్ ప్రైమరీ స్కూలుకు చుట్టూ ఐదు కిలోమీటర్ల లోపల ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలల నుంచి మూడు నాలుగు ఐదు తరగతులను ఈ మోడల్ ప్రైమరీ స్కూల్లో విలీనం చేయడం అంటే ఊరిబడిని బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బిసి సామాజిక వర్గాలకు ప్రజలకు దూరం చేయడమే నన్నారు.ప్రతి ఊరి బడిని ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కొనసా గించాలని కోరారు.కావున పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ విషయమే అన్నారు.అయితే గ్రామాలలో ఊరిబడి ఒకటి నుండి ఐదు తరగతులు అలాగే కొనసా గించలన్నారు.కర్నూలులో జరిగే పోరుబాట సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించడం శోచనీయం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: పులివెం దుల, ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీ పట్నం, పెనుకొండ, పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలలను, సంబంధిత ఆసుపత్రులను ప్రైవేట్ పరం చేయాలని, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయిం చడం దురదృష్టకరం, శోచనీయం. ప్రైవేట్ యాజమాన్యాలు ఎంబీబీఎస్, పీజీ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటాయి. పేద విద్యార్థు లు వైద్య విద్యకు దూరం అవుతారు.ప్రతిభకు పాడె కట్టడమే.పేదలు ఉచిత వైద్యానికి దూరం అవుతారు. ఈ విదానం టిడిపి వ్యవస్థాపక అధ్య క్షులు యన్టీఆర్ ఆశయాలకు పూర్తి విరుద్ధం.నూతన వైద్య కళాశాలలలో 50శాతం సీట్లను బీ,సి క్యాటగిరీలుగా చేస్తూ బీ క్యాట గిరీకి రు 12 లక్షలు, సి క్యాటగిరికి రు 25లక్షలు ఫీజుగా నిర్ణయిస్తూ జగన్ ప్రభుత్వం 107,108 జీవోలుజారీ చేయగా టిడిపి నాయకులు వ్యతిరే కించారు. తాము అధికారంలోకి వస్తెపై జీవోలను రద్దు చేస్తామని100 శాతం ప్రభుత్వ కళా శాలలుగా నిర్వహిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పి 100శాతం ప్రైవేట్ పరం చేయాలనుకోవడం గర్హనీయం. పైనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

## ముందస్తు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కమలాపురం మేజర్ న్యూస్ భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా సహకారంతో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ మరియు అటానమస్ కళాశాలలో ముందస్తుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ శ్రీ సివి రాజగోపాల్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి వినోద్ కుమార్ ప్రభుత్వ పాలిటెక్నికల్ ఆంగ్ల అధ్యాపకుడు సి. మధు పాల్గొన్ని అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాలకు ఆశాద్వీపం అంబేద్కర్ అని కీలకోపాన్యా సాన్ని ఇవ్వడం జరిగింది. అంటరానితనాన్ని, అస్పృశ్యతను పారదోలా దానికి నిరంతరం కృషి చేసిన సామాజికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.. అలాగే క్రిమిలేయర్ విధానం ద్వారా రిజర్వేషన్ విధానాన్ని సక్రమంగా అమలు చేస్తే అప్పుడు కచ్చితంగా అంబేద్కర్ యొక్క ఆశయాలను నెరవేర్చినవారు అవుతారని ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వినోద్ కుమార్ ప్రభుత్వ పాలిటెక్నికల్ ఆంగ్ల అధ్యాపకుడు సి. మధు విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చక్కటి ఉపన్యాసాన్నిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా అంబేద్కర్ కీలకమైన బాధ్యతలు నిర్వహించారు అంటే ఆయన ఎంతటి మేధావో మనకు అర్థమవుతుందని ట్రస్ట్ చైర్మన్ విజయ్మార్ ఈ సందర్భంగా అంబే ద్కర్ గురించి కొనియాడారు. రాజకీయ వేత్తగా, రాజనీతి శాస్త్రవేత్తగా, న్యాయ శాస్త్ర కోవిదునిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, సామాజిక వేత్తగా దేశం కోసం ఎంతో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందినటువంటి మొదటి వ్యక్తిగా మన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పవచ్చు అని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం లక్ష్మయ్య ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రెండవ ప్రోగ్రాం ఆఫీసర్ వై నాగా శిల్పాదేవి, శిరీష, జ్యోతిర్మయి, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఎం. ప్రవళిక గణిత శాస్త్ర శాకాధిపతి టీ. ప్రవళిక ఆంగ్ల విభాగాధిపతి మరియు ఐక్యూఎస్సీ కోఆర్డినే టర్ వినయ్ కుమార్ మరియు ఇతర శాఖల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వైసీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జేస్టాది రవికుమార్



దువ్వూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సేల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా దువ్వూరు మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన జెస్టాది రవికుమార్‌ను నియమించినట్లు రవి కుమార్ తెలిపారు. వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర నూతన కార్య వర్గాన్ని ఎంపిక చేశారు. శనివారం రవికుమార్ మాట్లాడుతూ క్రిస్టియన్ సమస్యల పరిష్కారానికి, వైసీపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించిన మైదుకూరు మాజీ శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డికి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని రవి కుమార్ అన్నారు.

## నైతిక విలువలు జీవితంలో భాగం కావాలి

### డాక్టర్ వెంకట్రామిరెడ్డి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్... క్రమ శిక్షణ నైతిక విలువలో ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని తద్వారా ఉన్నత స్థితికి చేరుతారని యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా . ఎన్. వెంకట్రామిరెడ్డి అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, వై.వీ.యూ. జాతీయ సేవా పథకం విభాగం -9 ఆధ్వ ర్యంలో "విద్యార్థులు నైతిక విలువలు" అనే అంశంపై అవగా హన కార్యక్రమము నిర్వహించారు. ముఖ్య అతిథి హాజరైన వెంక ట్రామిరెడ్డి మాట్లాడుతూ 1976లో 42వ రాజ్యాంగ సవరణ ప్రకా రం ప్రాథమిక విధులలో ప్రతి భారతీయుడు మానవతా విలువలు కలిగి ఉండాలని పొందు పరిచారని గుర్తు చేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు డా.ఎ. మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 500 మానవతా బాడీ ఫ్రీజర్లు, మానవతా శాంతి రథాలు ఉచితంగా ఈ సంస్థ తరుపున ఉన్నాయన్నారు. మానవతా



సంస్థ సభ్యులు కె .గోపి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో బెస్ట్‌వాలంటీర్లకు రూ.1000 నగదు బహుమతి, షీల్డ్ ,సర్టిఫికెట్ ప్రదానం చేశారు. వై.వీ.యూ జాతీయ సేవా పథకం-9 విభాగ ప్రోగ్రాం ఆఫీసర్ డా . కె. శ్రీనివాసరావు, ఎంసీఏ. బీవో ఛైర్మన్ డా.బి. రెడ్డయ్య సిలబస్‌లో హ్యూమన్ వాల్యూస్ అండ్ ఎథిక్స్ ఒక సబ్జక్ట్ గా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.



## శ్రీరాములు ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

కడప మేజర్ న్యూస్: వైసీపీ అధికారంలో రోడ్ల విస్తరణలో భాగంగా మాసాపేటలో తొలగించిన శ్రీరాములు ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్లు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీరాములు ఆలయం లేని ఊరు ఉండదని, నిత్యం సీతారాములను సేవించిన పుణ్యఫలం దక్కుతుందన్నారు. తిరిగి ఇక్కడ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, శివ, ప్రసాద్, బిజెపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఒంటె వాహనంపై సంజీవరాయస్వామి

### వెల్లాలలో హనుమత్ విజయోత్సవ వేడుకలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల పుణ్యక్షేత్రంలో శనివారం హనుమత్ విజయోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురాణ కథనాలు మేరకు రామ రావణ సంగ్రామ సమయంలో లక్ష్మణుడు మూర్ఛ చెందగా సంజీవిని పర్వత అన్వేషణలో ఉన్న సాక్షాత్తుశ్రీ ఆంజనేయ స్వామివెల్లాల క్షేత్రంలో కాసేపు ఆగారని స్థల పురాణం ఆధారంగా తెలుస్తోంది మహిమాన్వితమైన వెల్లాల పుణ్యక్షేత్రంలో స్వామివారు శ్రీ సంజీవరాయస్వామిగా పూజలు అందుకుంటున్నారు ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక ఆకు పూజలు అభిషేకాలు నిర్వహించారు స్వామివారి హనుమత్ విజయోత్సవ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు సాయంత్రం ప్రత్యేక అలంకరణలో ఒంటె వాహనంపై శ్రీ సంజీవరాయ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారి గ్రామోత్సవం మేళతాళాలు భజన సంకీర్తనల మధ్య ఆలయ పుర వీధుల గుండా సాగింది స్వామివారి వాహనాన్ని భక్తులు లాగుతూ తన్మయత్వం పొందారుఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఉభయదారులు కానాల బలరామిరెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు

## పుష్పగిరిలో చైత్ర పౌర్ణమి గిరి ప్రదక్షణ

### స్వామివారి సేవలో తమిళ సినీ తారాగణం



వల్లూరు,మేజర్ న్యూస్: రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్య క్షేత్రంలో శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ నిర్వహించారు ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళ యువ హీరో హమరేశ్ నిర్మాత సతీష్ కుమార్ శ్రీ శివ భక్తేంద్ర స్వామి ఆలయం వ్యవస్థాపకులు ప్రొడ్యూసర్ బాబు రెడ్డి పాల్గొన్నారు పుష్పగిరి పుణ్యక్షేత్రంలో ఆలవాలమై ఉన్న గాలిగోపురాలు శిల్ప సంపద వారిని అబ్బురపరిచింది మంచి పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా సినిమా షూటింగ్ కొరకు బాగుంటుందని త్వరలో కొన్ని సన్నివేశాలు ఇక్కడ చిత్రీకరిస్తామన్నారు ఈ ఆలయం లో గిరిప్రదక్షిణ ప్రారంభించడం గొప్ప కార్యక్రమం అన్నారు ప్రముఖ కవి రచయిత గానుగ పెంట హనుమంతరావు టూరిజం సలహాదారులు వెల్లాల వెంకటేశ్వర చారి పాల్గొన్నారు రెండేళ్లుగా ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సట్టిభారవి సమితి సభ్యులను అభినందించారు గిరి ప్రదక్షణ కార్యక్రమానికి సహకరించిన దాతలు చెంగారామయ్య జంబాపురం ఓబుల్ రెడ్డి రాయిని చిన్న రాయుడు రామయ్య చిట్స్ నిర్వాకులు చమతి సభ్యులు తులసీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు సుబ్బారెడ్డి కళానాథరెడ్డి వెంకటరత్నం శ్రీనివాసులు తదితలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠము నందు మే నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగబోవు స్వాముల వారి ఆరాధన గురుపూజ మహోత్సవముల గోడపత్రాలను మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వారి నివాసంలో ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఎనిమిదవతరం వారసులు శ్రీ వెంకటాద్రి స్వాములవారు, మర్యాదపూర్వకంగా కలిసి వారిని గౌరవ ప్రదంగా శాలవా పూలమాలతో సత్కరించి వారిని ఆరాధనా గురుపూజ మహోత్సవములకు ఆహ్వానించడం జరిగినది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో, శ్రీ కనుమ పోలేరమ్మ గుడి వద్ద చేసిన అభివృద్ధి పనులను ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూజా శివయ్య యాదవ్ పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

## బుగ్గ వంక వాగులో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



కడప మేజర్ న్యూస్: బుగ్గ వంక వాగులో జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర అభివృద్ధి చేయాలని ఒకే ఒక్క ప్రధాన హామీతో ఎన్నికల్లో మేనిఫెస్టో రూపొందించామని చెప్పారు. అందులో భాగంగా బుగ్గ వంక వాగు, పరిసర ప్రాంతాల అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. నెల క్రితం వాగుకు ఆనుకొని ఇరువైపులా రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. సంవత్సరాలుగా బుగ్గ వంకలో పేరుకుపోయిన కంప చెట్లు, చెత్త, వ్యర్థాలను తొలగించే పనులు ప్రారంభించామని, 4.6 కిలోమీటర్ల పరిధిలో శుద్ధి చేసే పనులు గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేదని చెప్పారు. బుగ్గ వంక వాగును అహల్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దేలా పనులు చేసి, వరద నుండి రక్షించడమే కాకుండా, ప్రజలకు దోమల బెడద, పందుల బెడద లేకుండా చేస్తామని అన్నారు.

## వైభవంగా నరసింహస్వామికి అమ్మవారికి క్షీరాభిషేకం





బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ఆరంభంతో రెండవ శనివారం సందర్భంగా నరసింహ స్వామికి,అమ్మ వార్లకు పౌర్ణమి సందర్భంగా వేదమంత్రాలు సాక్షిగా ఆలయ పురోహితులుక్షీరాభిషేకం నిర్వహించారు. స్వామివారి క్షీరాభిషేకాన్ని వేకజావన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పురోహితులు స్వామి వారినివివిధ రకాల పూలతో ప్రత్యేకముగా అలంకరించి భక్తులకు స్వామివారిదర్శనం కలి గించారు. సూర్య కిరణాలు స్వామి, అమ్మ వారి నేత్రాలకు, శీర్షముకు తాకటం వల్ల, సూర్య కిరణాల కాంతిలో స్వామి అమ్మవార్లలు చాలా ప్రకాశవంతంగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది, తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 14/04/2025 మంగళవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వామివారి జన్మ నక్షత్రం రోజున అత్యధికంగా నరసింహ స్వామిని దర్శించుకోవడం వలన ఋణ బాధలు తొలగిపోతాయని మనసుకు మనశాంతి ప్రశాంతత ఉంటుం దని ప్రగాఢ నమ్మకం, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన,పూజ కైంక ర్యం నిర్వహించిన వారు వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన కాకాని. కృష్ణయ్య ధర్మపత్ని లక్ష్మీదేవి పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది

## పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ ఘట్టం విజయవంతంగా, ఎలాంటి చిన్న ఘటనకు తావులేకుండా ముగిసేలా అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ.పి.ఎస్పీ, సివిల్, ఏ.ఆర్, ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బంది, జిల్లాలోని ఇతర ప్రత్యేక విభాగాల సిబ్బందిని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమంకు పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరైన నేపథ్యంలో సజావుగా నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, అంకితభావం, సమయస్ఫూర్తి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అందరి సమష్టి కృషి కారణంగానే విజయవంతంగా, ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించగలిగామని ఎస్.పి తెలిపారు. ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఎవరికి కేటాయించినవిధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించడం, ప్రసాదాల విత రణ కౌంటర్లు, గ్యాలరీ, ఆలయ క్యూలైన్ల వద్ద బందోబస్తు విధులు నిర్వహించిన సిబ్బందిని ఎసీ అభినందించారు. పోలీస్శాఖవిజయవంతంగా విధులు నిర్వహించేలా సమన్వయంతో కృషి చేసిన టి.టి.డి, ఫైర్, రెవిన్యూ, ఏ.పి ట్రాన్స్కో, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధు లకు, మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.